క్లుప్తంగా

నాణ్యమైన భోజనం అందించాలి



రెంజల్: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు సూచించారు. సోమవారం రెంజల్‌లోని కేజీబీవీ, మైనార్టీ గురుకుల పాఠశాలను ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. నిర్వాహకులు విద్యార్థుల కోసం చేసిన వంటలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి



కమ్మర్‌పల్లి: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను వాయిదాల ప్రకారం చెల్లించాలని కమ్మర్‌పల్లి ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్, కోనసముందర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోనసముందర్‌లో నిర్వహించిన బ్యాంకు లోన్ రికవరీ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మార్చి నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రుణాలు, బకాయిలు సకాలంలో చెల్లించాలని కోరారు. అర్హత కలిగిన ఒక్కో మహిళా సంఘానికి రూ. 20 లక్షల వరకు రుణం అందిస్తామని రుణం కావాల్సిన సంఘాలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీసీ వర్దం శ్రీనివాస్, గ్రామ సమాఖ్య పాలకవర్గం సభ్యులు మౌనిక, మేఘన, సమత పాల్గొన్నారు.

‘పసుపు బోర్డు కార్యాలయం ఎక్కడ’



ఆర్మూర్: పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉందో బోర్డు చైర్మన్ గంగారెడ్డి చెప్పాలని రైతు జేఏసీ నాయకులు వి ప్రభాకర్, దేగాం యాదగౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో రైతు జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. పసుపునకు రూ. 15వేల మద్దతు ధర ఈ ఏడాది నుంచి ఇవ్వాలన్నారు. కేంద్ర బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకుల దేవారం, లింగారెడ్డి, గంగారాం, స్వామియాదయ్, కిషన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు పాఠశాలలకు నోటీసులు జారీ

నందిపేట్: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న నాలుగు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఈవో గంగాధర్ సోమవారం తెలిపారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరియంటేషన్ సమావేశానికి హాజరు కాని అక్షరధామ్(వెల్మల్), భారతి విద్యానికేతన్(తల్వేద), శ్రీ మంజునాథ పాఠశాల(వెల్మల్), శ్రీ శారద విద్యానికేతన్(వెల్మల్) పాఠశాలలకు హెచ్చరికల నోటీసులు జారీ చేసినట్లు ఎంఈవో పేర్కొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

బాల్కొండ: ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేనా జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలు ప్రైవేట్ విద్యా సంస్థలు వసంత పంచమి వేడుకల్లో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వీటిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దిలీప్, సాయి, కిశోర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

దోమల బెడద నివారించాలి

బోధన్‌టౌన్: పట్టణంలో దోమల బెడదను నివారించాలని బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ ఇన్‌చార్జి మేనేజర్ సుజాతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో దోమల బెడద విపరీతంగా ఉందని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నాయకులు పెరక రామకృష్ణ, నాగుల రవి శంకర్ గౌడ్, షేక్ తౌఫిక్ ఖాన్ ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

బోధన్ టౌన్ (బోధన్): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఓ వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. కోటగిరి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి ఎదుట హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు



పెర్కిట్: నలంద హైస్కూల్‌లో పూజలు చేస్తున్న విద్యార్థులు



ముప్కాల్: రెంజర్ల విజ్ఞాన్ పాఠశాలలో..

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన

సాక్షి నెట్‌వర్క్: వసంత పంచమి వేడుకలను ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరస్వతి మాత విగ్రహానికి విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన చేయించారు.



డొంకేశ్వర్: తొండాకూర్ ఎస్ఎస్‌వీ పాఠశాలలో..



రుద్రూర్: అంబం(ఆర్) గ్రామంలో..



రుద్రూర్ మండల కేంద్రంలో..



నందిపేట్ మండలం వెల్మల్‌లో..



ఆర్మూర్ సరస్వతి ఆలయంలో ..



చిక్కడపల్లిలో..



బోధన్: పెంటాకుర్దులో శ్రీ మేధా సరస్వతి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



వేల్పూర్: పడగల్‌లో..

బడ్జెట్‌పై కాంగ్రెస్, సీపీఎం నిరసన



ఆర్మూర్‌లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



బోధన్‌లో సీపీఎం నాయకులు

- ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం
- బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్

సాక్షి నెట్‌వర్క్: కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన చౌరస్తాల్లో ధర్నాలు నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒంటరిగా పోరాటాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాల్కొండలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లిలో..



ఏర్గట్ల మండల కేంద్రంలో..



భీమ్‌గల్‌లో..



మోర్తాడ్‌లో..



ముప్కాల్‌లో..

సాలూర మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రారంభం

బోధన్: సాలూర మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని అధికారులు సోమవారం ప్రారంభించారు. రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న హెచ్ శ్రీనివాస్‌ను సాలూర ఎంపీడీవోగా నియమించారు. సోమవారం బోధన్ ఎంపీడీవో బాల గంగాధర్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీవో పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవోను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎల్‌పీవో మధుకర్, తహసీల్దార్ శశిభూషణ్, గంగాశంకర్, అల్లె జనార్దన్, సురేశ్ పటేల్, మైదపు నాగరాజు, సింగాడె పాండు, రాహుల్, లక్ష్మణ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

జీపీల తనిఖీ

మండలంలోని తగ్గెల్లి, ఫత్తేపూర్ జీపీలను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. తగ్గెల్లిలో ఉన్న నర్సరీని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జీపీ కార్యదర్శులు గంగమల్లయ్య, నాగార్జున్, ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సునీత ఉన్నారు.

ఏడుకు చేరిన ఎంపీటీసీ స్థానాలు

- దత్తాపూర్, తొండాకూర్ కలుపుతూ మరో ఎంపీటీసీ స్థానం

డొంకేశ్వర్: కొత్త మండలాల్లో ఎంపీటీసీ స్థానాల విభజన ప్రక్రియ దాదాపు పూర్తయింది. జనవరి 30న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఇచ్చిన అధికారులు ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. వాటిని పరిశీలించిన అధికారులు ప్రజాభిప్రాయం మేరకు ఎంపీటీసీ స్థానాల విభజనతో పాటు అవకాశం ఉన్న చోట కొత్త స్థానాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీటీసీ స్థానాల తుది జాబితాను విడుదల చేశారు. డొంకేశ్వర్ మండలంలో ఇది వరకు ఆరు ఎంపీటీసీ స్థానాలు ఉండగా, కొత్తగా దత్తాపూర్, తొండాకూర్‌ను కలిపి మరో స్థానాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య ఏడుకు చేరింది. ఇటు డొంకేశ్వర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం కూడా ముస్తాబై ప్రారంభానికి సిద్ధంగా ఉంది.



డొంకేశ్వర్ మండల పరిషత్ కార్యాలయం

ఎంపీటీసీ స్థానాలు	ఓటర్లు
అన్నారం(సిర్పూర్)	2496
దత్తాపూర్(తొండాకూర్)	2821
డొంకేశ్వర్	3732
జీజీ నడ్కుడ (గాదేపల్లి, చిన్నయానం)	2912
మారంపల్లి(గంగా సముందర్)	3098
నికాల్‌పూర్(కోమట్‌పల్లి)	2616
నూత్‌పల్లి	2913

సుప్రీం తీర్పును అమలు చేయాలి

బోధన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య, ప్రతినిధి సోంపూర్ పోచిరాం సోమవారం డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈ నెల 7న తలపెట్టిన లక్ష డప్పులు–వేల గొంతుల మహా ప్రదర్శనకు మాదిగ, ఉపకులాల సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లిలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు బండారి పోశెట్టి, రెడ్డి దిలీప్, అబ్బయ్య, గంగన్ సాయిలు, ఆవుల కిరణ్, గంగన్ శివ, పోశెట్టి, అశోక్, లాలయ్య, వాగ్మారే నారారావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రతినిధులు

చౌడేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



నందిపేట్: మండలంలోని చౌడమ్మ కొండూర్ చౌడేశ్వరి ఆలయంలో సోమవారం శతచండీ యాగం మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు మహోత్సవ కుంభాభిషేకం మహోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి మహోత్సవాల్లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాత్రిక రాజు, దేవిదాస్, సాయి, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధుల గుట్టపై..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై ఉన్న పలు ఆలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వర మహరాజ్ స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి పల్లకిసేవ చేపట్టారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ



డొంకేశ్వర్: రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన మేకల దీక్షిత ప్రతిభ కనబర్చింది. తొండాకూర్ శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న దీక్షిత మండల, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ఇటీవల రాష్ట్ర స్థాయికి ఎంపికై ంది. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో దీక్షిత ఉత్తమ ప్రతిభతో మూడో స్థానంలో నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థినిని సోమవారం అభినందించారు. అబాకస్‌తో విద్యార్థులు గణితంపై పట్టు సాధించవచ్చని అన్నారు.



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణం జెంటిల్ కిడ్స్ పాఠశాలకు చెందిన పల్లవి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం నిలిచింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిపల్లిలో విశ్వం ఎడ్యుటెక్ హైదరాబాద్ వారు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు. అనంతరం పల్లవిని పాఠశాల కరస్పాండెంటింట్ గుజరాతి ప్రకాశ్, ఉపాధ్యాయులు అభినంధించారు.

ఆధ్యాత్మికం

రామాలయంలో..

ఎడపల్లి: మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో శ్రీరామ మందిరం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

రథసప్తమి వేడుకలు ప్రారంభం

రెంజల్: మండలంలోని కళ్యాపూర్‌లో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గాండ్ల నాగరాజు తెలిపారు.

ఘనంగా గంగామాత విగ్రహ ప్రతిష్ఠాపన

ఎడపల్లి: మండలం కేంద్రంలోని పులి చెరువు కట్టపై గంగామాత దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గంగపుత్రులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

పొతంగల్: మండల కేంద్రంలోని షిరిడీ సాయిబాబా ఆలయ వార్సికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి హాజరైన శ్రీ బసవ లింగ అవధూత మహరాజ్ భక్తులకు ప్రవచనాలు చేశారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న వేయి నామాల వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. వసంత పంచమిని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు బార్ల ముత్యం, క్లెం భోజారెడ్డి, ములాకిడి శ్రీనివాస్‌రెడ్డి, క్లెం మోహన్‌రెడ్డి, దుమ్మాజి శ్రీనివాస్, కొత్తూర్ గిరీశ్, ముక్కెర విజయ్, వేల్పూర్ శ్రీనివాస్, వైస్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జానకంపేటలో..

ఎడపల్లి: మండలంలోని జానకంపేట శివారులోని అశోక్‌సాగర్ చెరువు వద్ద శివాలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఉప్పు సురేశ్, బానుక శంకర్, పద్మ, గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట: నవీపేట శివారులోని పెద్ద కుంట మైసమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి కమిటీ ప్రతినిధులు సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సతీశ్, మాజీ వార్డు సభ్యుడు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – ఏజెంట్ గై 001(తెలుగు)-11.10, రాచరికం (తెలుగు)-1.25, మహిష (తెలుగు)-4.15, డాకు మహారాజు(తెలుగు)-6.45, స్కై ఫోర్స్(హిందీ)-9.50

స్క్రీన్-2 – సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00, 1.00, 4.00, 7.00, 10.00

స్క్రీన్-3– మదగజరాజ(తెలుగు)-10.10 7.10 10.20, స్కై ఫోర్స్(హిందీ)-1.20, డాకు మహారాజు(తెలుగు)-4.05

స్క్రీన్-4 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00

స్క్రీన్-3 ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30

స్క్రీన్-2 మదగజరాజ(తెలుగు)-10.10 10.45, డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25

స్క్రీన్-3 దేవా(హిందీ)-10.45 7.15 10.30, మహిష(తెలుగు)-2.00, రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30

స్క్రీన్ -4 ఏజెంట్ గై001(తెలుగు)-11.15, స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25, మదగజరాజ(తెలుగు)-4.15, ప్రేమిస్తావా(తెలుగు)-7.25

లలితామహల్ మదగజరాజ (తెలుగు)

దేవి డాకు మహారాజు(తెలుగు)

నటరాజ్ రాచరికం(తెలుగు)

విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	84,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	77,790	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ శివారులో సోమవారం ఆటో టైర్ పేలి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న పది మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

దుబాయిలో ప్రవాసీ కేంద్రాన్ని సందర్శించిన ఈరవత్రి



వేల్పూర్: దుబాయిలోని భారత రాయబార కార్యాలయంలో ఉన్న ప్రవాసీ భారతీయ సహాయ కేంద్రాన్ని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ సోమవారం సందర్శించినట్లు వేల్పూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి తెలిపారు. అక్కడి దౌత్య అధికారులు పవిత్రకుమార్ మజుందార్, అమ్రీష్‌కుమార్, దీపక్‌లు రాయబార కార్యాలయం ద్వారా కార్మికులకు అందిస్తున్న సేవలను ఈరవత్రి బృందానికి వివరించారన్నారు. ఆయన వెంట నంగి దేవేందర్ రెడ్డి, మంద భీంరెడ్డి, ఎస్ వేణు, కటకం రవి ఉన్నారు.

బాధితులకు ఫోన్లు అందజేత



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో పోగొట్టుకున్న ఫోన్లను ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ సోమవారం అందజేశారు. బాధితులు పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు అందజేసినట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

క్రీడాదుస్తుల వితరణ

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి రవి ఇంటర్ డిస్ట్రిక్ చాంపియన్ షిప్ జిల్లా కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులను సోమవారం అందజేశారు. ఈ జట్టు మంగళవారం నుంచి ఆదిలాబాద్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో లింగయ్య, గంగాధర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గరథం అందజేత



బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లికి చెందిన క్యాతం గంగరవి, మమత దంపతులు స్వర్గ రథాన్ని అందజేశారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా గ్రామానికి స్వర్గరథాన్ని అందించినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ఉర్సుకు దర్గా ముస్తాబు

బాల్కొండ: మండల కేంద్రంలోని సయ్యద్ షా ముల్తానీ బాద్‌షా ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 5 నుంచి రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని ధర్మకర్త సయ్యద్ పాషా కోరారు.